## కరుణామాయి విద్యార్ధులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

**రాపూరు,జూలై 06 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ కరుణామయి విద్యాలయం లోని విద్యార్ధులకు సోమవారం పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతిఆశ్రమ నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్ పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను ఆందజేశారు. ఈ సందర్భంగా విజయ్ భరత్ మాట్లడుతూ పేద విద్యార్ధులకు కార్పోరేట్ స్ధాయి



విద్యను ఉచితంగా అందించాలన్న సంకల్పంతో అమ్మ భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి మంచి విశాలమైన స్ధలంలో అన్ని వసతులతో పాఠశాలను నెలకోలిపి విద్యార్ధులకు ఎటువంటి పీజులు లేకుండా నిపుణులైన అత్యుత్తమ ఉపాధ్యాయులచే ఉచితంగా విద్యను అందించడంతో పాటు వారికి అవసరమైన పీజులు కూడా తానే చెల్లిస్తూ వారి విద్యకు అవసరమైన పుస్తకాలు, నోట్సులు, బూట్లు, యూనీపామ్, బ్యాగులు, రవాణా సౌకర్యం సైతం ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్ధి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శంకరయ్య యాదవ్, పాఠశాల ఇన్‌చార్జ్ వెంకట రాముడు సార్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్ధులు వున్నారు.

## కరుణామయి సేవలను సద్వినియోగం చేసుకోండి

**గోనుపల్లి(రాపూరు),జూలై06ప్రభాతవార్త :** మాతృదేవి విశ్వశాంతి అశ్రమ వ్యవస్ధాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీ విజయేశ్వరీ దేవి సేవలను విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి అశ్రమ నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్ కోరారు.సోమవారం గోనుపల్లిలోని శ్రీ కరుణామయి ఉచిత విద్యాలయంలో విద్యార్ధులకు ఉచిత నోట్



బుక్స్‌లు, స్టడీ మెటిరీయల్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ భరత్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలైన రాపూరు, గోనుపల్లి గ్రామాలలో కార్పోరేట్ స్ధాయిలో భవనాలు నిర్మించి నిపుణులైన ఉపాధ్యాయులచే విద్యార్ధులకు కార్పోరేట్ స్ధాయిలో భోదిస్తూ ఉచితంగా వారికి పీజులు లేకుండా విద్యను అందించడంతో పాటు, వారికి అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, నోట్సులు, బూట్లు, యూనీపామ్,ఉచితంగా రవాణా సౌకర్యం వంటివి అమ్మ విద్యార్ధులకు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్ధి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోని అమ్మ అందిస్తున్న సేవలకు సార్ధకత చేకూర్చాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు మస్తాన్ రావు, పాఠశాల ఇన్‌చార్జ్ వెంకట రాముడు,పలువురు ఉపాధ్యాయులు, విద్యార్ధినీ, విద్యార్ధులు, వారి తల్లితండ్రులు వున్నారు.

## జిల్లాలోనే ఉత్తమ సహకార పరపతి సంఘంగా పేడూరు

## సంఘానికి అరుదైన గౌరవం



**తోటపల్లి గూడూరు, జులై 6, ప్రభాతవార్త :** సహకార వారోత్సవాల ముగింపు (ఏడో రోజు) వేడుకల సందర్భంగా తోటపల్లి గూడూరు మండలంలోని పేడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి అరుదైన గౌరవం దక్కింది. జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంగా ఈ సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు గుర్తించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి బి. గురప్ప పేడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ప్రధాన కార్యనిర్వహణ అధికారి పివి రమణమూర్తికి జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ఉత్తమ సంఘంగా గుర్తింపు పొందడం పట్ల పేడూరు సొసైటీ అధ్యక్షులు గూడూరు నారాయణ, సంఘ ప్రతినిధులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని ఎంఈవో -2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ఆమె ఆకస్మికంగా



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయడమే కాకుండా పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకునేలా మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన బలవర్ధకమైన పౌష్టికాహారం అందిస్తున్నారని తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలు పాఠశాలల్లో తినేలా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు.

## ఆకట్టుకున్నమానవహారం

**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్ వన్‌స్టాప్ సఖి సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమంలో భాగంగా గుడ్ టచ్,బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఐసీడీఎస్ కౌన్సిలర్ జ్యోత్స్న వన్‌స్టాప్ సఖి సెంటర్ కౌన్సిలర్ కమలలు తెలి



పారు. ప్రతి విద్యార్థిని గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఎవరైనా అమర్యాదగా ప్రవర్తిస్తే వెంటనే ఆ విషయాన్ని పాఠశాలలో అయితే ఉపాధ్యాయులకు, ఇంటి వద్ద అయితే తల్లిదండ్రులకు వెంటనే తెలపాలన్నారు. ప్రతి బాలిక తప్పక చదువుకుని సమాజాభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారి చేత ప్రతిజ్ఞ చేయించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సోపియా కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్లు సులోచన, సునీత, స్వాతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వైసిపి కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**కావలి, జులై 6 ప్రభాతవార్త :** భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలలతో వైసిపి కార్యాలయంలో సోమవారం నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించి ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబుజగ్జీవన్‌రావు దేశానికి చేసిన సేవలు కొనియాడారు. ఆయన ఉప ప్రధాని,దళిత నాయకునిగా దేశానికి చేసిన సేవలు కొనియాడారు.వైసిపి జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వర్‌రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు వాయుల తిరుపతి, కోమారి రాజు, మండలి క్రిష్ణారావు, పందిటి సుమలత, చేవూరి పద్మ, అక్కిలిగుంట మాల్యాద్రి వీఎంఆర్, మాలి, షేక్ నాయబ్ రసూల్, షేక్ పార్థు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని సత్కరించిన స్వచ్ఛంద సంస్థలు

**కావలి, జులై 6 ప్రభాతవార్త :** స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్‌కెబాష ఆధ్వర్యంలో కావలి మున్సిలప్ కమిషనర్‌గా జి.శ్రావణ్‌కుమార్ గత మూడు ఏళ్ళుగా ప్రజాప్రతినిధులు, సిబ్బంది సహాయ సహకారాలతో విధులు నిర్వర్తించి శ్రీకాకుళం మునిసిపల్ కార్పోరేషన్‌కు బదిలీపై వెలుతున్న సందర్భంగా పట్టణంలోని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సామాజిక సేవకులు అందరూ కలసి శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పట్టణంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయల్‌పాటి దిలీప్‌కుమార్ రత్నమ్మ, పౌండేషన్ ఎంవీఎన్ ప్రసాద్‌రావు, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘనిబాష, బ్రైంటు హెల్ప్ నందిపాటి రమేష్, జాగో సంస్థ షేక్, జమీర్ గుడ్ మెన్ బ్రహ్మయ్య, సామాజిక సేవకులు ఎం.అజిత్‌బాబు, నాగరాజు, మహబూబ్‌బాష, చాన్‌చాష,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి ఆర్థికసాయం చేసిన బెస్ట్ వాకర్స్

**కావలి, జులై 6 ప్రభాతవార్త :**కావలి బెస్ట్ వాకర్స్ ఆధ్వర్యంలో స్థానిక వెంగళరావు నగర్‌కు చెందిన డ్రైవర్ రవికుమార్ కుమార్తె అయిన సాయిస్నేహ బీటిక్ మూడో ఏడాది చదువుతున్నందున రూ. 10వేలు ఆర్తికసాయాన్ని సోమవారం అందజేశారు. విద్యార్థి తండ్రి రవికుమార్ బెస్ట్



వర్కర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బెస్ట్ వాకర్స్ అధ్యక్షులు టీవి. శేషయ్య, ట్రెజరర్ శ్రీనివాసులు, సెక్రటరీ మంద వెంకటేశ్వ ర్లు,సభ్యులు గోపాల్, హెడ్‌కానిస్టేబుల్ కుమార్, బుజ్జి, భాస్కర్ నాయుడు, శ్రీకాంత్ జోగి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త :** 2021వ సంవత్సరం ఫిబ్రవరి 18వ తేదీన రూపేష్ అనే వ్యక్తిని హత్య చేసిన సంఘటనలో ఇద్దరికి జీవిత ఖైదు, 50 వేల రూపాయలు జరిమానా విధిస్తూ 7వ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ తీర్పును వెల్లడించారు. అప్పట్లో గూడూరు ఒకట పట్టణ పోలీసు స్టేషన్‌లో రూపేష్ భార్య మనసా, ప్రియుడు రవి వర్మల పై కేసు నమోదు చేయడం జరిగింది. సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పడడంతో నిందితులకు శిక్ష పడిందన్నారు. ఈ కేసును ఏపిపి కొత్తపల్లి వసంత కుమార్ కేసును వాదించారు. కేసులో ప్రతిభ చూపిన ఒకటవ పట్టణ సిఐ శేఖర్ బాబు, కోర్టు లైజన్ ఆఫీసర్ మల్లికార్జున్, సుబ్రహ్మణ్యేశ్వర రావులను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అభినందించారు.

## ఘనంగా ప్రపంచ జూనోసిన్ దినోత్సవం

**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరులోని పశుసంవర్ధక శాఖ పాలీ క్లినిక్‌లో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ కే.రమేష్ నాయక్ అధ్యక్షతన సోమవారం



జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి. సుజాత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ కే. రమేష్ నాయక్ డా.వి.సుజాత, ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ పాలీ క్లినిక్ వైద్యులు, డాక్టర్ ఎం. మాలకొండయ్య, సహాయ సంచాలకులు డాక్టర్ జి. కృష్ణమూర్తి, మరో సహాయ సంచాలకులు డాక్టర్ జె. చైతన్య కిషోర్, రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.జయప్రకాష్ తదితరులు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శాస్త్రవేత్త మహనీయులు లూయిస్ పాశ్చర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తమ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కే. రమేష్ నాయక్ మాట్లాడుతూ జూనోసిన్ (సంక్రమిత) వ్యాధుల వల్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మరగ కాచిన పాలను, బాగా ఉడకబెట్టిన మాంసాన్ని తినాలని తెలియజేశారు. నేడు జిల్లాలో 31,000 యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్‌లు జిల్లాలోని అన్ని పశువైద్యశాలల ద్వారా అందుబాటులో ఉంచి వ్యాక్సిన్‌లు వేయించామని తెలియజేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ జంతు ప్రేమికులు తమ పెంపుడు జంతువులకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమల నివారణను చేపట్టాలని తెలియజేశారు. డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ పాలి క్లినిక్ వైద్యులు డాక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ వెటర్నరీ పాలీ క్లినిక్ నెల్లూరులో ప్రతిరోజు ఉదయం యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్‌లు ఉచితంగా వేస్తున్నామని, దీనిని పెంపుడు జంతువుల యజమానులు ఉపయోగించుకోవాలని, అలాగే జునోసిన్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు, పిల్లులకు 146 యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేసినట్లు తెలియజేశారు. పెంపుడు జంతువుల యాజమానులు, రైతులు అవగాహన కోసం ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న కరపత్రాలను ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే ఫౌండేషన్ ఫర్ అనిమల్ కార్యదర్శి ఉమాదేవి మాట్లాడుతూ జంతువుల సంరక్షణ గురించి సొసైటీ ఫర్ ప్రివరేషన్ ఆఫ్ క్రియాల్టీ అండ్ అనిమల్స్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. రమేష్ నాయక్ జాయింట్ డైరెక్టర్ వారు ఉమాదేవిని చిన్న జంతువుల వైద్యశాలను షెల్టర్ నిర్మాణానికి సహకరించినందుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కన్నన్, వెటర్నరీ ఇంటర్నెట్ డాక్టర్లు, వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్ధులు, రైతులు, పెంపుడు జంతువులు యజమానులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఫల సరుకులు పంపిణీ

**గూడూరు రూరల్, జూలై 6, ప్రభాతవార్త :** గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులో నవశక్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 24 సొసైటీ చైర్మన్ అల్లూరు కరుణాకర్ రెడ్డి, పల్లంపర్తి మధుసూదన్ రెడ్డిలు పాల్గొని, వారి చేతుల మీదుగా ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సేవే మార్గంగా నవ శక్తి సేవా సంస్థ సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్‌లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సాయి చందు, గుణ శేఖర్, మాధవ్ కుమార్, శ్రీను, చంద్ర, సుబ్రమణ్యం, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## హోమియో పితామహుడు హానిమన్ వర్ధంతి

**ఇనమడుగు(కోవూరు,) జూలై 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న హోమియో వైద్యశాలలో సోమవారం హోమియో పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ వర్ధంతి వేడుకలను హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హానిమన్ గొప్ప వైద్యులే కాక



మంచి ఫిలాసఫర్ అని ఆయన జీవితాంతం మందుల ప్రయోగాల కోసమే వెచ్చించి వైద్య వృత్తిని అభివృద్ధి చేయడానికి త్యాగం చేసిన మహోన్నతుడు ఆయనే అన్నారు. వైద్యుడు ఎలా ఉండాలో వైద్య వృత్తులను వాటి సూత్రాల ఆధారంగా విభజించిన గొప్ప మేదావి ఆయనే అన్నారు. ఆయన సూచించిన సూత్రాలను ఉపయోగించి రోగులకు ఆరోగ్యాన్ని అందించడంలో వైద్యులందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రతిజ్ఞ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యశాల సిబ్బంది మహబూబ్ బాషా, రామకృష్ణ ఉన్నారు.

## ఉపాధ్యాయులను టెట్‌నుంచి వినహాయించాలి

**కావలి, జులై 6 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని జిల్లా అదనపు కార్యదర్శి ఆనంద్ తెలిపారు. జిల్లాలోని కావలి మండలం అన్నగారిపాలెం తుమ్మలపెంట క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలల్లో బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదుకార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా



జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి, డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. మండల గౌరవ అధ్యక్షులు ఆర్. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రెండేన్నరేళ్ళు అయినా ఇంతవరకు కమిషన్ కూడా వేయకపోవడం పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు విడుదల చేయలేదని, సరెండర్ లీవులు క్రెడిట్ కాకపోవడం శోచనీయం అన్నారు. జిల్లా కార్యదర్శి శివరామయ్య మాట్లాడుతూ గత ఏడాది బదిలీ అయిన వారిని ఇప్పటికీ రిలీవ్ చేయకపోవడం శోచీనయం అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి పులి శివక్రిష్ణ ఉపాధ్యాయులను టిఈటి నుంచి మినహాయించాలని తెలిపారు. మండల ట్రెజరర్ అశోక్ మాట్లాడుతూ బిటిఏను అదరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు సేవలు అందించడంలో నిత్యం మండలశాఖ కృషి చేస్తుందని తెలిపారు.

## చలో మర్రిపాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కావలి, జులై 6 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం, బ్రాహ్మణపల్లె గ్రామంలో ప్రభుత్వం కుమ్మర కులస్థులకు కేటాయించిన సర్వే నెం.293లో 3.32ఎకరాల కుమ్మర మాన్యంను అదే గ్రామానికి చెందిన అల్లంపాటి వేణుగోపాల్‌రెడ్డి 1బి అడంగల్ వెన్యూరికార్డు అధికారబలం ఉపయోగించి కుమ్మరమన్యం బూకబ్జా చేసినందుకు అనుకూలంగా రిపోర్టు



ఇచ్చిన అధికారులకు నిరసనగా ఏపి కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యక్షులు పెల్లూరు సుమన్ ప్రజాపతి ఆధ్వర్యంలో ఈనెల 8న చలో మర్రిపాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆసంఘ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బెజవాడ అభిసాగర్ మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి వందలాది మంది కుమ్మర్లు చలో మర్రిపాడు కార్యక్రమానికి తరలి రావాలని పలుపునిచ్చారు.

## మత్స్య సంపాదనను దోచుకొంటూన్న వారిపై చర్యలు తీసుకోండి

**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త - కలెక్టరేట్ :** మత్స్య సంపాదనను దోచుకొంటూ.. యానాదులకు అన్యాయం చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోండి అని జిల్లా కలెక్టర్‌కి యానాదుల సంక్షేమ సంఘం ఫిర్యాదు చేశారు. నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం పిడూరు లక్ష్మినరసింహపురం మత్స్యకార సొసైటీల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సభ్యులకు



తెలియకుండా వేలం పాట నిర్వహించి మత్స్య సంపదను దోచుకొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు గ్రీవెన్స్‌లో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లాకి ఫిర్యాదు చేయడమైనది. ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య మాట్లాడుతూ పైన పేర్కొన్న సొసైటీల పరిధిలో సొసైటీ సభ్యులు మాత్రమే చేపలు పట్టుకొని జీవనం సాగించాలి. కానీ కొంతమంది సభ్యులకు తెలియకుండా వేలం పాటలు నిర్వహించి యానాదులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇదేమని ప్రశ్నించిన సభ్యులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. యానాదులకు ఇంత అన్యాయం జరుగుతున్నా మత్స్యశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయవలసినదిగా కోరడమైనది. లేనిపక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి రమేష్, సొసైటీ సెక్రటరీ గడ్డం ఓబయ్య, డైరెక్టర్ అద్దూరు రమణయ్య, సభ్యులు గడ్డం కృష్ణయ్య, మొలకల పోలయ్య, మొలకల చిన్న సుబ్బయ్య, కోవూరు చంద్రయ్య, యువనాయకులు సెనగల శ్రీనివాసులు, మొలకల బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో దాడి

**- ముగ్గురికి గాయాలు**

**నెల్లూరు క్రైం, జూలై 6, ప్రభాతవార్త:** పాత కక్షల నేపథ్యంలో నెల్లూరు రూరల్ మండలం వడ్డిపాళెంలో ఆదివారం రాత్రి జరిగిన దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. రాత్రి 10 గంటల సమయంలో గౌరినాథ్, నెల్లూరు గోవింద్, వాసు, సుమంత్ సహా ఏడుగురు వ్యక్తులు నరేంద్ర, గిరిబాబులపై దాడి చేశారు. అడ్డుకోబోయిన నరేంద్ర తండ్రి రాపూరు వెంకట సుబ్బయ్యపై నిందితులు రోకలి బండతో దాడి చేశారు. గాయపడిన బాధితులను స్థానికులు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న నెల్లూరు రూరల్ పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపారదర్శకంగా జరపాలి - చల్లా

**వింజమూరు, జూలై 6, ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకురాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియను సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి బిఎల్ఓల పనితీరును పరిశీలించారు. ఈ సందర భంగా చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటర్ జాబితా నుండి చనిపోయిన వారు, డూప్లికేట్ పేర్లు, శాశ్వతంగా తరలివెళ్లిన



వారి పేర్లు తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిదన్నారు. బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు అందిస్తున్న నేపథ్యంలో ఎలాంటి పక్షపాతం లేకుండా, ప్రజలకు అవగాహన కల్పిస్తూ పని చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు ఫారం6 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకునేలా మా పార్టీ కార్యకర్తలు సహకరిస్తారని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ చిన్న తప్పు జరిగినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తొలగిపోకుండా చూసే బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**వింజమూరు (వరికుంటపాడు), జూలై 6, ప్రభాతవార్త :** వరికుంటపాడు మండలం, తోటల చెరువుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొండ్రాజుపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారులను ఉదయగిరి నియోజకవర్గ శాసనస



భ్యులు కాకర్ల సురేష్ సోమవారం ప్రారంభించారు. గ్రామస్తులతో కలిసి కొత్త సిమెంట్ రోడ్డుపై కాలినడకన వెళ్లి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడానికి పెద్దపీట వేస్తోంది. రూ.35 లక్షలతో నిర్మించిన ఈ సిమెంట్ రోడ్డుతో కొండ్రాజుపల్లి గ్రామస్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. వర్షాకాలంలో బురద, దుమ్ము సమస్యలు తొలగిపోతాయి అని అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలనే సంకల్పంతో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధి లైట్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కొండ్రాజుపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఇతర అభివృద్ధి పనులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామంలో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కోడళ్ల ఓట్లు ఎక్కడ..! ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్‌లో ఇక్కట్లు

**కోట,జులై 6 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమానికి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఎదురువుతున్నాయి. కోట మండలంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు వంద శాతానికి చేరుకోగా..డిజిటలైజేషన్ ప్రక్రియ 52 శాతం పూర్తయింది. దీనికి ఈనెల 14 వ తేదీ వరకు మాత్రమే సమయం ఉంది .మండలంలో42,450 మంది ఓటర్ల ఉండగా దాదాపు 42450కి



ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు పంపిణీ చేశారు. కాగ సోమవారం నాటికి 22,287 డిజిటలైజేషన్ చేసినట్ల రెవిన్యూ వర్గాలు తెలిపాయి.ఎన్యూమరేషన్ ఫారాలను అందుకున్న ఓటర్లు వాటిని తిరిగి ఇవ్వడంలో చుక్కలు చూపిస్తున్నారు. కొందరు ఇంకా ఫారం పూరించలేదని ,మరి కొందరు ఇతర కారణలు చెప్పి బీఎల్‌వోలను తిప్పించుకుంటున్నారు. అత్తింటికి వచ్చిన కోడళ్ల వివరాల నమోదులోనే బీఎల్‌వోలకు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. 30 శాతం వరకు ఈ తరహా కుటుంబ సభ్యులకు2002 ఓటర్ల జాబితాలో ఏప్రాంతంలో ఉన్నరనేది గుర్తించడం కష్టంగా మారుతోంది.సర్ ప్రక్రియ చేపడుతున్న క్రమంలో ఓటర్లు వేర్వేరు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండాన్ని బీఎల్‌వోలు గుర్తిస్తున్నారు. ఒక్కొక్కరికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్న పరిస్థితులు ఎదురువుతున్నాయి.కోట మేజర్ పంచాయతీలో నార్తు గిరిజన కాలనీ నుంచి ఆటు విద్యానగర్ వరకు ఓటర్ల ఉన్నారు. ఎక్కడ ఎక్కడో ఉద్యోగులు చేస్తున్నారు. ఎన్ని సార్లు బీఎల్‌వోలు వాళ్ల ఇళ్లకు తిరిగినా కనీసం ఫోన్ సమాచారం కూడా ఇవ్వడం లేదని పలువురు బిఎల్వోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరి కొందరు ఎప్పుడు పోయిన డోర్ లాక్ వేసి ఉండటంతో ఇక చేసేది ఏమి లేక పలుసార్లు అటువంటి ఇళ్లకే తిరగాల్సి వస్తుందని వాపోతున్నారు.చెందోడు, గూడలిలో కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోంది.

## తహసీల్దార్ కార్యాలయంలో హోమియో వైద్య సేవలు

కోవూరు, జూలై 6 ప్రభాతవార్త : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఇనమడుగు హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో హోమియో వైద్య సేవలు అందించారు.పీజీఆర్ఎస్‌లో వినతిపత్రాలు ఇవ్వడానికి వచ్చిన వారికి ఆరోగ్య పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వ హించి రిపోర్టులు అందజేశారు. హోమియోలో మొండి రోగాలను సైతం నయం చేసే మందులు ఉన్నాయని, వాటిని వారు సద్విని యోగం చేసుకో



వాలన్నారు.హోమియో వైద్యశాలఈ కార్యక్రమంలో హోమియో వైద్యశాల సిబ్బంది మహబూ బ్ బాషా, రామకృష్ణ ఉన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**కోవూరు జులై 6 ప్రభాతవార్త :** జనసంఘం వ్యవస్థాపకులు ఒకే దేశం ఒకే రాజ్యాంగం అనే నినాదాన్ని తీసుకొచ్చిన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి వేడుకలను కోవూరులోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పోలిశెట్టి సుబ్బారావు ఆ మహానాయులు చేసిన అనేక విషయాలను వ్యక్తికి తెచ్చుకున్నారు.ఈ సంద



ర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి చక్రవర్తి ఓబిసి మోర్చ కోశాధికారి ధోనిపర్తి శ్రీనివాసులు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు రమణారెడ్డి,కొడవలూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటేశ్వర్లు పోలుదాసు ,హరి శశికరణ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి స్థాయిలోనే రక్తదానం పట్ల అవగాహన పెంచుకోవాలి

**కావలి, జులై 6 ప్రభాతవార్త :** విద్యార్థి దశలోనే రక్తదానంపై అవగాహన పెంచేందుకు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక పోటీలను పితామహులు కార్ల్ లాండ్ స్టైనర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బత్తిన నరేంద్రబాబు, గొట్టిపాటి మాలినిదేవి దంపతులు శ్రీవాసవి కన్యకనాపరమేశ్వరి దేవస్థానం ఛైర్మెన్ బచ్చు వీరాస్వామి, రోటరీక్లబ్ అధ్యక్షులు సురేష్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుంచి శనివారం వరకు రక్తదానం అనే అంశంపై లలిత సంగీతం, వ్యాసరచన, లఘునాటిక వంటి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాష్, వైస్‌ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు అనికేపల్లి రమేష్‌రెడ్డి, ఒరుగంటి వెంకటేశ్వర్లు, కలికి శ్రీహరి రెడ్డి, జి.హరినాథ్, తలసేమియా సెంటర్ శాశ్వత దాత రమణారెడ్డి, రక్తదాత తానికొండ శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన లలిత సంగీతం పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనగా ప్రముఖ గాయకులు రామచంద్రరావు, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బరాయశర్మ, కళ్యాణి, న్యాయ నిర్ణేయితలుగా వ్యవహరించారు.

## ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావుకు భారతరత్న ఇవ్వాలి

**కావలి, జులై 6 ప్రభాతవార్త :** సమాజస్థాపనకై కృషచేసిన దర్శినికుడు పేదల పక్షపాతి భారత ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రావుకు భారత రత్న ఇవ్వాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌సి నేతుల కోరారు. ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు మందకిరన్‌కుమార్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రావు వర్ధంతి ఘనంగా సోమవారం మెయిన్‌రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు మాట్లాడుతూ



జగ్జీవన్‌రావు దేశానికి చేసిన సేవలు స్మరించుకుంటూ ఆయన ఏ శాఖలో పనిచేసిన ఆ శాకు వన్నెతెచ్చే విదంగా పనిచేశారని తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్ మీద యుద్ధం సమయంలో యుద్ధక్షేత్రానికి వెళ్లిన ధైర్యశాలి అన్నారు. కార్మికశాఖ మంత్రిగా కార్మికులకు పనిసమయాలు, భీమాలు వంటి సౌకర్యాలను కల్పిసూత పేదల పక్షపాతిగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, ఎంఎస్‌సి నియోజకవర్గ అధ్యక్షులు అక్కిలిగుంట ఏసురత్నవం మాదిగ, ఎంఎస్‌పి కావలి పట్టణ అధ్యక్షులు చేవూరు వరప్రసాద్‌మాదిగ, మావులూరి సల్మాన్‌మాదిగ, బొమ్మ రమణయ్య మాదిగ, పొట్లూరు శ్రీనివాసులు,బీవీదు వసంతకుమార్, చేవూరు క్రిష్ణ, దావులూరి శ్రీదర్‌లు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకంలో పబ్లిక్‌హెల్త్ వర్కర్, అటెండర్లుగా ఉద్యోగాలు నియామకం : కమిషనర్




**నెల్లూరు కార్పోరేషన్, జులై 6 ప్రభాతవార్త :** నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్‌హెల్త్ వర్కర్‌గా విధులను నిర్వహిస్తూ మరణించిన కత్తిపోలయ్య రికార్డు అసిస్టెంట్‌గా విదులు నిర్వహిస్తూ మరణించిన వడ్లపూడి శ్రీనివాస్‌ల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా వారి వారసులు కత్తి మణికి పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా, వడలపూడి విశ్వాస్‌కు అటెండర్‌గా విదులను కేటాయిస్తూ కమిషనర్ వై.నందన్ ఉత్వర్వులను జారీ చేశారు. కార్పోరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో సోమవారం కారుణ్య నియామకం పత్రాలను వారు కమిషనర్ నుంచి అందుకున్నారు. విదుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# సర్ పక్రియను వేగవంతం చేయాలి

– బీఎల్‌ఓలకు తహసీల్దార్, ఎంపీడీవో సూచనలు

**చేజర్ల, జులై 06, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పక్రియను వేగవంతంగా, నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని తమసీల్దార్ మస్తానయ్య, ఎంపీడీవో అమర్ మండలంలోని బీఎల్‌ఓలకు సూచించారు. సోమవారం చేజర్ల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సమావేశంలో వారు పాల్గొని బీఎల్‌ఓలకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మస్తానయ్య మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. ప్రతి బీఎల్‌ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించాలని, ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల వివరాల నమోదు సమయంలో పేరు, చిరునామ, వయస్సు, కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో చోటు దక్కేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే అనర్హుల పేర్లు తొలగించే విషయంలో కూడా నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. ఎంపీడీవో అమర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీతో ఎస్ఐఆర్ పక్రియ గడువు ముగియనున్నందున ప్రతి బీఎల్‌ఓ రోజువారీ లక్ష్యాలను నిర్ధేశించుకుని పనులను పూర్తి చేయాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు పక్రియపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాలు సేకరించి సకాలంలో నమోదు చేయాలన్నారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహారించాలని హితవు పలికారు. ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా, ప్రతి ఓటరు వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయడం ద్వారా స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓలు కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. ఈ అవగాహన సమావేశంలో మండలంలోని బీఎల్‌ఓలు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా షూటింగ్ బాల్ జట్టుకు మాముడూరు విద్యార్థినుల ఎంపిక

– రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటేందుకు సిద్ధం

**చేజర్ల, జులై 6, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాలికల జట్టుకు చేజర్ల మండలంలోని మాముడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపిక య్యారు. నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో మాముడూరు పాఠశాలకు చెందిన మానస, ప్రనూష, ప్రణీత తమ ప్రతిభను కనపర్చి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థినులు ఈనెల 11,12,13వ తేదీలలో కడప జిల్లా పులివెందులలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో నెల్లూరు జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింపచేయాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. విద్యార్థినుల విజయానికి కృషి చేసిన శారీరక విద్య, ఉపాధ్యాయులను,మార్గదర్శకత్వం అందించిన ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించాలని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రెండేళ్లుగా శిధిలావస్థలో తాగునీటి బోరు పంపు

– అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆవేదన



**దగదర్తి, జులై 6, ప్రభాతవార్త :** దగదర్తి నుండి తడకలూరు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రజలకు ఉపయోగపడే త్రాగునీటి బోరు పంపు గత రెండు సంవత్సరాలుగా శిధిలావస్థలో ఉండి, వినియోగానికి పనికి రాకుండా పోయింది. బోరు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మత్తు పనులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై నిత్యం వందలాది మంది ప్రయాణికులు సంచరిస్తుండగా, వారికి అందుబాటులో ఉండాల్సిన తాగునీటి సౌకర్యం లేకపోవడం తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తోందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం బోరు పూర్తిగా శిధిలావస్థలో ఉండడంతో ప్రమాదకరంగా కూడా మారిందని, వెంటనే మరమ్మత్తులు చేపట్టి తిరిగి పునరుద్దరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పెంపుడు కుక్కల పట్ల జాగ్రత్త వహించాలి




**గూడూరు, జులై 6, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేశారు. ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా పాడి రైతులకు పెంపుడు కుక్కల యజమానులకు జూనోటిక్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. అనంతరం 45 కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలును వేశారు. ఈ సందర్భంగా గూడూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయక సంచాలకులు సురేష్ మాట్లాడుతూ మూగ జీవులపట్లా ప్రతి ఒక్కరూ ప్రేమ కలిగి ఉండాలని పేర్కొన్నారు. పెంపుడు జంతువులు పెంచుకుంటున్న యజమానులు జంతువులు పట్ల పరిశుభ్రత పాటించాలని ఎప్పటికప్పుడు జంతువులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. వైద్యులు సూచించిన సూచనల మేరకు టీకాలు వేయించాలని తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి



**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త :** భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 41వ వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి బి.ఎస్పీ, ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. యువత జగజ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు భాస్కర్ గౌడ్, వెంకటేశ్వర రాజు, వేమయ్య, ఆదూరు రత్నం, యాళ్ళపల్లి శ్రీనివాసులు, రమణ రావు, ఎల్.వి.సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నర్రవాడ జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు



**కావలి, జులై 6 ప్రభాతవార్త :** దుత్తలూరు మండలం నర్రవాడలో జరుగు శ్రీ వెంగమాంబ పేరంటాల తిరునాళ్ళకు వెళ్ళు బక్తుల సౌకర్యం కోసం ఈనెల 8న బుధవారం, 9న గురువారం కావలి నుంచి 10 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిఎం మాట్లాడుతూ బస్సులలో సాధారణ టికెట్ చార్జీలు, స్త్రీ శక్తి దివ్యాంగ శక్తి పథకాల ప్రకారం మహిళలకు దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. నర్రవాడ వెంగమాంబ జాతరకు వచ్చే భక్తులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# క్రికెట్ కిట్ వితరణ



**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ క్రికెట్ కిట్‌ను అందచేశారు. ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసారు. దీనితో క్రికెట్ కిట్ అందిస్తూ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేకి పాఠశాల హెచ్ఎం భారతి, పిడి భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్ కిట్లు వితరణ




**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని అమరావతి హాస్పిటల్‌లో ఉన్న దయాలసిస్ సెంటర్లో నూతన ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు నిర్మల ఆర్థిక సహకారంతో దయాలసిస్ రోగులకు మెడికల్ కిట్లను అందజేశారు. గూడూరు పట్టణంలోని అమరావతి హాస్పిటల్‌లో ఇన్నర్ వీల్ క్లబ్ నూతన అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన నిర్మల మొదటి సేవా కార్యక్రమంగా దయాలసిస్ సెంటర్లో ఉన్న రోగులకు మెడికల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తనూజాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు నిర్మల మాట్లాడుతూ ఆదివారం నూతనంగా క్లబ్ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించామని నేడు మొదటి సేవా కార్యక్రమంగా మెడికల్ కిట్లను అందిస్తున్నామని రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రియ, విష్ణు వందన, మాధురి, డాక్టర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి రిజర్వాయర్ మధ్యలో ఉన్న కొండను పర్యాటక కేంద్రంగా మార్చండి

– రిజర్వాయర్ ఆనకట్టలు పటిష్ట పరచాలి – నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్



**నెల్లూరు, జులై 6, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** నెల్లూరు జిల్లాకు సాగునీటి వర ప్రసాదినిగా బుచ్చి మండలంలో ఉన్న కనిగిరి రిజర్వాయర్ ఆనకట్టలు పటిష్టపరిచి రిజర్వాయర్ మధ్యలో ఉన్న హిల్లాక్ కొండను పర్యాటక కేంద్రంగా చేయాలని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నెల్లూరులోని రామలింగాపురంలో ఉన్న జల వనరుల శాఖ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ నారాయణకు ఈ మేరకు విజ్ఞప్తి చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి 125 సంవత్సరాలు దాటిందన్నారు. గ్రావెల్ తవ్వకాలు ఆక్రమణల మూలంగా రిజర్వాయర్ మట్టికట్ట బలహీన పడిందని వివరించారు. అంతే కాకుండా రిజర్వాయర్ గేట్ల నుండి నీరు లీకేజీ అవుతుందన్నారు. రిజర్వాయర్‌ను పటిష్ట పరచాలని విజ్ఞప్తి చేశారు. మధ్యలో ఉన్న కొండను పర్యాటక కేంద్రంగా మార్చి ప్రభుత్వం ఆదాయం సమకూర్చుకొని రిజర్వాయర్ యొక్క పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నేతలు కందికట్ల రాజేశ్వరి, విజయశ్రీ, నేతలు అల్లూరి నాగేంద్ర సింగ్, గండికోట రఘురామయ్య, టి శ్రీనివాసులు, నగేష్, ఆదినారాయణ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# పి ఎయిమ్స్ యాప్ ద్వారా యూరియా

– డి ఏ పి ఎరువులు రైతులకు అందుస్తున్నాం – వ్యవసాయాధికారి ప్రతాప్

**పొదలకూరు, జూలై 6, ప్రభాతవార్త :** పొదలకూరు మండల పరిధిలో వరి, ఇతర పంటల సాగు చేస్తున్న రైతులకు పంట నమోదు ఆధారంగా యూరియా, డిఏపి ఎరువులు ఏపి ఎయిమ్స్ యాప్ ద్వారా అందించుట జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ తెలిపారు. అదేవిధంగా కౌలు, నాన్ వెబ్ ల్యాండ్ కల్గిన రైతుల డేటాను వ్యవసాయ అధికారి లాగిన్‌లో నమోదు చేసి, సాగు చేయు పంటల ఆధారంగా యూరియా అందించుట జరుగుతుందని, ప్రస్తుతానికి 402 నాన్ వెబ్ ల్యాండ్ సర్వే నెంబర్లను యూరియా పంపిణీ చేశామన్నారు. మండలంలో అత్యధికంగా తాటిపర్తి, నేదురుపల్లి, నల్లబాలెం, విరువూరు, వెలికంటిపాలెం గ్రామాలలో ఎక్కువుగా నాన్ వెబ్ ల్యాండ్ సర్వే నెంబర్లు ఉన్నవి. పంట సాగు చేయు రైతులకు యూరియా, అందే విధంగా చూస్తూ వున్నామన్నారు.

# మర్రిపాడు మండలంలో పర్యటించిన ఎపి ఫుడ్ కమీషన్ చైర్మెన్




**మర్రిపాడు, జులై6,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి సోమవారం మర్రిపాడు మండలంలో పర్యటించారు. మొదట మర్రిపాడు లోని రేషన్‌షాపును సందర్శించి స్టాకును పరిశీలించి రేషన్‌షాపు నిర్వాహకులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మర్రిపాడు ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం ద్వారా అందజేయబడుతున్న పదార్థాల నాణ్యత గురించి ఆరా తీశారు. మండలానికి విచ్చేసిన విజయప్రతాప్‌రెడ్డిని విద్యాశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం నందవరం మోడల్ స్కూల్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్‌విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలపై వివరాలను తెలుసుకున్నారు. చివరగా డిసిపల్లి ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి వారికి తగు సూచనలుచేశారు. ఈకార్యక్రమంలో ఫుడ్‌కమీషన్ అధికారులు, ఆత్మకూరు డివిజనల్ విద్యాశాఖాధికారి జానకిరామ్, సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్‌బాబు, స్త్రీశిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హేనాసుజన్, ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత, మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణలు.. పెరుగుతున్న ఖాళీలు సర్కారు బడుల్లో బోధనపై ప్రభావం

**కోట,జులై 6 ప్రభాతవార్త :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపద్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఖాళీలు బోధనపై ప్రభావం చూపుతున్నాయి. ఒక్క జూన్ నెలలోని పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందడతో ఖాళీల సంఖ్య మరింత పెరిగింది.ఇప్పటికే కోట మండలంలోని విద్యార్దులకు సరిపడ్డా ఉపాధ్యాయులు లేక విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారు. కోటలోని ఎవికేఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్లస్ చేయడంతో అక్కడ ఇంటర్ విద్యార్దులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల లేక అక్కడ విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారు. చెందోడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో కూడా ఇద్దరు ఉపాధ్యాయులు లేక పొవడంతో ఇక్కడ విద్యార్దులకు సక్రమంగా బోధన అందక ఇబ్బందలు పడుతున్నారు.ఇల్లూకూరుపాడు పాథమిక పాఠశాలలో,కోట మెయిన్ స్కూల్,కోట జిడ్పిబాలురు పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు లేరు.కోత్తపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకరు, చిట్టేడు జిల్లా పరిషత్‌లో మరోఒకరు కొక్కుపాడు జిల్లా పరిషత్‌లో మరో ఉపాధ్యాయు ఫోస్టు ఖాళీలు ఏర్పాడాయి. ప్రస్తుతం జిల్లాలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్న క్రమంలో మిగులు ఉపాధ్యాయులను ఆయా పాఠశాలలో భర్తీ చేసి విద్యార్దులకు మేరుగైన బోధన అందించాలని విద్యార్దులు తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు.

# కాల్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కోవూరు మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమం బీఎల్‌వోలు, రాజకీయ బీఎల్ఏల సమన్వయంతో వేగవంతంగా సాగుతుందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. మండలంలోని పలు సచివాలయాల్లో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రక్రియను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని, ఆదివారాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో మండలంలో 57 శాతం జరిగిందని, మిగిలిన జాబితాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ఓటర్లకు ఇచ్చిన ఫారాల్లో బీఎల్‌వోలు తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు ఓటర్లు ఎవరైనా తమకు ఓటరు ఫారమ్స్ రాకపోతే తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న కాల్ సెంటర్‌ను సంప్రదించాలన్నారు. ఈ నెల 14వ తేదిలోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్, సీనియర్ అసిస్టెంట్లు, రమణయ్య, శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ప్రస్తుతం జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేసేలా గృహ నిర్మాణ శాఖ సిబ్బంది తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ దిలీప్ కుమార్‌తో పలు విషయాలపై చర్చిం చారు. అదేవిధంగా ప్రస్తుతం 2.0లో నమోదు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

# స్త్రీ నిధి కింద రూ.44 కోట్లు రుణాలు

– స్త్రీ నిధి మేనేజర్ మల్లేశ్వరయ్య



**కోట, జూలై 6 ప్రభాతవార్త :** 2025–26 ఆర్థిక సంవత్సరం కింద గూడూరు, చిల్లకూరు, కోట మండలాలకు స్త్రీ నిధి కింద ప్రభుత్వం రూ.44 కోట్లను మంజూరు చేసిందని స్త్రీ నిధి మేనేజర్ డి.మల్లేశ్వరయ్య చెప్పారు. సోమవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కోట మండలంలో 5 కోట్ల 65 లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. రుణాలను తీసుకున్న మహిళలకు 92 పైసల వడ్డీ పడుతుందన్నారు. కోట మండలంలో 146 సంఘాలకు గాను 591 మంది సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి మహిళను వ్యాపారవేత్తగా చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడి లక్ష్యమన్నారు. అందులో భాగంగా 15 మంది ఉన్న సంఘ సభ్యులకు రూ.17 లక్షలు రుణాలు ఇస్తారన్నారు. అంత కాకుండా స్త్రీ నిధి కింద మరో రెండు లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎపిఎం అనిల ఉన్నారు.

ఉద్యోగ విరమణలు.. పెరుగుతున్న ఖాళీలు సర్కారు బడుల్లో బోధనపై ప్రభావం

కోట,జులై 6 ప్రభాతవార్త : నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపద్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఖాళీలు బోధనపై ప్రభావం చూపుతున్నాయి. ఒక్క జూన్ నెలలోని పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందడతో ఖాళీల సంఖ్య మరింత పెరిగింది.ఇప్పటికే కోట మండలంలోని విద్యార్దులకు సరిపడ్డా ఉపాధ్యాయులు లేక విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారు. కోటలోని ఎవికేఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్లస్ చేయడంతో అక్కడ ఇంటర్ విద్యార్దులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల లేక అక్కడ విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారు. చెందోడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో కూడా ఇద్దరు ఉపాధ్యాయులు లేక పొవడంతో ఇక్కడ విద్యార్దులకు సక్రమంగా బోధన అందక ఇబ్బందలు పడుతున్నారు.ఇల్లూకూరుపాడు పాథమిక పాఠశాలలో,కోట మెయిన్ స్కూల్,కోట జిడ్పిబాలురు పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు లేరు.కోత్తపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకరు, చిట్టేడు జిల్లా పరిషత్‌లో మరోఒకరు కొక్కుపాడు జిల్లా పరిషత్‌లో మరో ఉపాధ్యాయు ఫోస్టు ఖాళీలు ఏర్పాడాయి. ప్రస్తుతం జిల్లాలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్న క్రమంలో మిగులు ఉపాధ్యాయులను ఆయా పాఠశాలలో భర్తీ చేసి విద్యార్దులకు మేరుగైన బోధన అందించాలని విద్యార్దులు తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు.

# సర్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలి

తహిసీల్దార్ కె.జయజయరావు



**కోట,జులై 6 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్ )కోసం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని మండల తహిసీల్దార్ కె.జయజయరావు కోరారు. సోమవారం ఆయన మండలంలోని వెంకన్నపాళెం, కోట, తిన్నేపూడి, కొక్కుపాడు, చెందోడు, చిట్టేడు, కేశవరం తదితర గ్రామాల్లోని వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలోని సర్ కార్యక్రమాన్ని, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న తీరును గురించి ఆరా తీశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సర్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

వినతుల స్వీకరణ.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష



**కొడవలూరు, జులై 6 ప్రభాతవార్త:** మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రజల నుంచి అందిన వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో వాటిపై సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి నిర్లక్షయానికి తావులేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయ సూపర్నెంట్ రాంప్రసాద్, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల ప్రాజెక్టు మేనేజర్ కృష్ణవేణి, మండల విద్యాశాఖ అధికారి వసంతకుమారి, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం సూపర్వైజర్ కోటేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొడవలూరు 5, 6

# రామతీర్థంలో బ్రహ్మోత్సవాల సందడి



**విడవలూరు, జులై 6 ప్రభాతవార్త:** మండలంలోని రామతీర్థం శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య సందడిగా కొన సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమ వారం మంగళవాయిద్యాల నడుమ ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ధ్వజారోహణ అనంతరం కొడిముద్ద ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆవుల వాసు, చిన్నబాబు, ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ, శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో 13వ రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ



**విడవలూరు, జులై 6 ప్రభాతవార్త:** మండలం లోని రామచంద్రాపురం గ్రామంలోని 13వ రేషన్ దుకాణాన్ని తహశీల్దార్ ఎ. లక్ష్మీ ప్రసన్న సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ బియ్యం నిల్వలు, పంపిణీ రికార్డులు, ఈపాస్ యంత్రం పనితీరు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు నాణ్యమైన సరుకులు అందజేయాలని డీలర్‌కు సూచించారు. పంపిణీలో పూర్తి పారదర్శకత పాటించి, ఫిర్యాదులకు తావు లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలు లేదా నిర్లక్ష్యం తలెత్తితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అబ్దుస్ సలాం పాల్గొన్నారు.

# కోవూరులో వరల్డ్ జూనోసిస్ డే విజయవంతం



**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో సోమవారం వరల్డ్ జూనోసిస్ డేను పురస్కరించుకుని కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఐ. కృష్ణమౌర్య మాట్లాడుతూ పెంపుడు కుక్కలను సాకుతున్న వారు కుక్కలకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పెంపుడు కుక్కలకు మూడు నెలల వయస్సులో యాంటీ ర్యాబిస్ టీకాలు వేయించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రాబిస్ వ్యాధి సోకకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ రాబిస్ వ్యాధి సోకిన కుక్కలు మనుషులను కరిస్తే ప్రాణాలు కోల్పయే పరిస్థితి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కోవూరు పశు సంవర్ధక శాఖ పరిధిలోని కోవూరులో 13 కుక్కలకు, లేగుంటపాడులో 16 కుక్కలకు, వేగూరులో 15 కుక్కలకు టీకాలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విడవలూరులో 10, దండిగుంటలో 12 కుక్కలకు ఈ టీకాలను వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ బి. గౌతమ్, పారా సిబ్బంది ఉన్నారు.

## బడుల్లో ఎన్నికల సందడి

### - నెలాఖరులో జరిగే అవకాశం




**కోట, జూలై 6 ప్రభాతవార్త** పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ప్రస్తుతం పాఠశాల యాజమాన్య కమిటీల పదవీ కాలం జూన్ 19న ముగిసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నెలాఖరుకు పాఠ శాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. నెల్లూరు జిల్లాలో సుమారు 2500 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 12 నుంచి 25 మంది వరకు సభ్యులతో కూడిన కమిటీలు ఏర్పాటు కానున్నాయి. అందులో విద్యార్థి తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు 75 శాతం, మిగిలిన 25 శాతం మంది స్థానిక సంస్థల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యాదాతలు ఉంటారు. ఎన్నికల్లో తల్లిదండ్రులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. వీరు కమిటీకి సంబంధించిన అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. పదవీ కాలం రెండేళ్లు ఉంటుంది. ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. రాజకీయాలకు తావు లేకుండా పాఠశాల విద్యాభివృద్ధికి ఈ కమిటీ సభ్యులు కృషి చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సంఘాల ప్రతినిధులు ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయాలి. ప్రతి నెలా సమావేశాలకు హాజరై ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాల్సి ఉంటుంది. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు సంబంధించి ప్రధానోపాధ్యాయులకు సూచనలు ఇవ్వనున్నారు. అయితే ప్రభుత్వం నుంచి ఇంకా ప్రకటన రాలేదు. వచ్చిన తర్వాతే ఎన్నికలకు సంబంధించి చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారి తెలిపారు.

## ఎస్ఐఆర్‌పై కమిషనర్ సమీక్ష



**నెల్లూరు కార్పోరేషన్, జులై 6 ప్రభాతవార్త** :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ స్థానిక కలెక్టరేట్ రోడ్డులోని చాకలి వీధి ప్రాంతం సచివాలయంలో పోలింగ్ స్టేషన్ నెంబర్లు 82, 83, 86 పరిధికి సంబంధించిన సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులతో సోమవారం ఎస్ఐఆర్‌పై సమీక్షించారు. పోలింగ్‌స్టేషన్‌ల పరిధిలో ఎస్ఐఆర్ నమోదు తక్కువగా ఉండటంతో సంబంధిత బిఎల్ఓలతో మాట్లాడి ఓటర్ల నమోదు, డిజి టలైజేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సమగ్ర ఓటర్ జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వారికి అవగాహన కల్పించారు.

## అభివృద్ధి పనుల పర్యవేక్షణలో కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, జులై 6 ప్రభాతవార్త** :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ నగర పర్యటనలో భాగంగా సోమవారం స్థానిక ఇస్కాన్ సిటీ ప్రాంతంలో కాలువను టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పర్య వేక్షించారు. అనంతరం స్థానిక కోటమిట్ట షాదీ మంజల్ ప్రాంతం నుంచి మేకల మండి, చేపల మార్కెట్ ప్రాంతం వరకు నూ తనంగా నిర్మిస్తున్న డ్రైన్ కాలువల నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. నిర్దేశించిన సమయంలోపు నాణ్యతతో, మురుగునీటి ప్రవాహం సాఫీగా జరిగేలా డ్రైను కాలువల నిర్మాణ పనులను పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతుజానీ, ఈఈ చంద్రయ్య, డిఈ రఘురాం, వార్డు సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు సంవత్సరాలుగా పూర్తికాని అంగన్వాడీ భవనాలు

### - అసంతృప్తి వ్యక్తం చేసిన జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ




**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త – అగ్రికల్చర్** నెల్లూరు రూరల్ మండలంలో నాలుగేళ్ల క్రితం మంజూరు చేసిన అంగన్వాడీ భవనాలు పూర్తి కాకపోవడం బాధాకరమని జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 2023లో మంజూరైన అంగన్వాడి భవనాలు ఇప్పటికీ పూర్తి కాకపోవడం ఏమిటని స్థానిక ఎంపీటీసీ మరియు ఎంపీపీని ప్రశ్నించారు. దీనిపై ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ మాట్లాడుతూ నిర్మాణ వ్యయం పెరిగినందున పూర్తి చేయలేకపోతున్నామని సమాధానం ఇచ్చారు. దీనిపై ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మిస్తున్న భవనాలకు వ్యయం పెంచడం జరిగిందని అప్పటికి ఇప్పటికీ, భవనాల వ్యయం 16 లక్షలకు గాను 20 లక్షలుగా పెంచి మంజూరు చేస్తున్నామన్నారు. రూరల్ మండల అభివృద్ధికి జడ్పీ చైర్మన్‌గా తన వంతు కృషి చేశానని తెలిపారు. త్వరలోనే ఆ భవనాలను పూర్తి చేసి ప్రారంభం చేసుకోవడం జరుగుతుందని ఎంపీపీ విజయ్ కుమార్ ఆమెకు వివరించారు. నెల్లూరు రూరల్ మండలం చివరి సర్వసభ్య సమావేశంగా భావించిన అరుణమ్మ మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్‌గా రూరల్ మండలంలో తన గెలుపుకు సహకరించిన జడ్పిటిసి, ఎంపీటీసీలు, ఎంపీపీ, ఇతర నేతలకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. తాను జడ్పీ చైర్మన్‌గా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. తొలుత ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. జూలై 1 నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మారిందని కేంద్ర ప్రభుత్వం ఈ పథకం పేరును విబిజి రాంజీగా మార్చిందని తెలిపారు. వంద రోజులు ఉన్న పని దినాలను 125 రోజులకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్న ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పని కల్పించకపోతే ఈ పథకంలో ప్రభుత్వం నిరుద్యోగ భృతిని అందిస్తుందని వివరించారు. తదుపరి ఈవోపీఆర్డి, డిప్యూటీ ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఎక్కడైనా డోర్ టు డోర్ గార్బేజి సేకరణ జరగకపోతే ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం పంచాయతీలను స్వర్ణ పంచాయితీలుగా తీర్చిదిద్దే క్రమంలో ఖర్చు చేసే ప్రతి పైసా స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా లెక్క చూపాలన్నారు. పంచాయతీలు సొంత ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు ఈ సమావేశంలో తమ తమ నివేదికలను సమర్పించగా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆర్టీసీ, పోలీస్, అటవీ శాఖ, ఆర్అండ్‌బి అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. శైలేంద్ర కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు, ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించిన చైర్‌పర్సన్



**బుచ్చి జులై 6 ప్రభాతవార్త** బుచ్చిరె డ్డిపాళెం మున్సిపాల్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన గ్రీవె న్స్‌డే కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్ర జా మురళీ అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతు ఈగ్రీవెన్స్‌డే సందర్భంగా ప్రజల నుండి డ్రైనేజి రోడ్లుకి సంబందించిన అర్జీలను స్వీకరించడం జరు గుతుందని తెలియజేశారు.నాదృష్టికి సమస్య వచ్చిన వెంటనే అధికార ులనుపురమాయించి వీలైనంత వరకుపరిష్కారం చేస్తానని అన్నారు. నావల్ల కానీ సమస్యలు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి పరి ష్క రిస్తానని హామి ఇచ్చారు. మున్సిపల్ కమీషనర్ చిన్నబాబు ఉన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

**బిట్రగుంట జులై 6 ప్రభాతవార్త** కావలి జిఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి టౌన్ లోని ఎంఎస్ఆర్ కాలేజీకి సమీపంలో గల రైల్వే ట్రాక్ పై కిలోమీటరు 224/31 పోస్టుల మధ్య ఎగువలైన్లో సుమారు 25 30 సంవత్సరముల వయస్సు కలిగిన గుర్తుతెలియని మగ వ్యక్తి రైలు కిందపడి మరణించడం జరిగిందని కావలి జిఆర్పి పోలీసులు తెలిపారు .సదరు వ్యక్తి బులుగు, తెలుపు, నలుపు రంగులతో కూడిన నిండు చేతుల చెక్స్ చొక్కా , బులుగు రంగుజీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. కుడిచేతి మణికట్టు వద్ద హార్ట్ సింబల్ టాటూ మార్క్ కలదు. వ్యక్తి ఆచూకీ తెలిసినవారు కావలి రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## సంగం గురుకుల పాఠశాలను సందర్శించిన ఫుడ్‌కమీషన్ ప్రతాప్‌రెడ్డి



**సంగం జులై 6 ప్రభాతవార్త** సంగం బాలికల గురుకుల పాఠశాలను ఏపి ఫుడ్ కమీషనర్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి పరిశీలించారు. విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సం దర్బంగా ఆయన పాఠశాల వంటగది,సరుకుల నిల్వగదిని పరిశీలించారు. విద్యార్థులకు అంది స్తున్న ఆహారాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యర్ధన మే రకు కొన్ని ఆహార మెనుల్లో మార్పులు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచన పదో తరగతి అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ఉ న్నతాధికారులున్నారు.



## డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 7 ఫిర్యాదులు



**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరులోని విద్యుత్ భవన్‌లో నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ డివిజన్ల నుండి మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూ ప రింటెండింగ్ ఇంజనీర్ గౌరవనీయులు కె. రాఘవేంద్రంతెలిపారు. ఈ ఫిర్యాదులు ముఖ్యంగా విద్యుత్ అంతరాయంలో వోల్టేజ్ సమస్య లు, అదనపు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయా లని, వ్యవసాయ నూతన సర్వీసులు తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్క రిం చాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని, వినియో గదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ నెల్లూరు శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజ నీర్లు నరసింహరావు, తిరుపతయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డిచే బాబూజీకి ఘన నివాళి



**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త – వైద్యం:** ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్బంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాల యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మహోన్నత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటికీ మనందరికీ మార్గదర్శకాలు అని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ ఉప ప్రధానిగా, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు అనన్యసామాన్యమని కొనియాడారు. దళితులు, అణగారిన, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ త్యాగం, సేవా భావం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. సామాజిక న్యాయం కేవలం మాటలకే పరిమితం కాకుండా, బాబూజీ పేరిట ప్రతి పేదవాడికి మంచి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. బాబూజీ జీవిత ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తి, నేటి యువత బాబు జగ్జీవన్ రామ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరిం చుకుంటూ, ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం: జిల్లా ఎస్‌పి డా.అజిత వెజెండ్ల



**నెల్లూరు క్రైం, జులై 6, ప్రభాతవార్త** ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీతో పాటు ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 136 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలని, బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి అని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు ఎస్పీ సూచనలు ఇచ్చారు. ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది, తనకు హైదరాబాద్‌కు చెందిన కృతిరెడ్డి ఇన్‌స్టాగ్రామ్లో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో చాట్ చేసి గ్లోబల్ ప్రైమ్ ట్రేడింగ్ గురించి వివరించి ఆర్‌టిజిఎస్ కింద రూ. 10 లక్షలు తీసుకొని మోసగించినట్టు విచారించి తగిన న్యాయం చేయమని పిర్యాది కోరారు. బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మహిళా, తన భర్త వ్యవసాయధికారిగా పనిచేస్తునట్టు, గత నెల 15వ తేదీ అనుమానాస్పదంగా మరణించినట్టు ఆ మరణం పై లోతుగా దర్యాప్తు జరిపి దానికి కారణమైన వారిపై చర్యల కొరకు పిర్యాదు చేశారు. రాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన 70 ఏళ్ళ వృద్ధురాలు తన భర్త మరణించచారని, తన పెద్ద కుమారుడు, కోడలు తనను మానసికంగా ఆర్థికంగా వేదిస్తున్నట్టు మరియు తన ఆస్థి అంతటిని వారి పేరుపై రాయించుకొని వేదిస్తునట్టు విచారించి న్యాయం చేయమని పిర్యాది కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాస రావు, డిటిసి డిఎస్పి గిరిధర్, డబ్ల్యూపిఎస్ సీఐ సుబ్బారావు, పిసిఆర్ సిఐ భక్తవత్సల్ రెడ్డి , ఎస్‌బి 1 సిఐ దశరధ రామారావు ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసులు రెడ్డి తదితర పీజీఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుడు ఓలేటి తొలి వర్ధంతి వేడుకలు...

### నాగేశ్వర్‌రావు చిత్రపటానికి పలువురు ఘననివాళి





**కావలి, జులై 6 ప్రభాతవార్త :** పాత్రికేయులు వార్త జాతీయ దినపత్రిక డివిజనల్ ఇన్‌చార్జ్ ఓలేటి నాగేశ్వరరావుతొలి వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన కుటుంబ సభ్యులు సోమవారం పట్టణంలోని దొడ్ల మనోహ ర్‌రెడ్డి, నారాయణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రము ఖులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, పాత్రికేయులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై ఆయ న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దాదాపు నాలుగు దశాబ్దాల పాటు పాత్రికేయరంగంలో విలువలకు కట్టుబడి సేవలందించిన ఓలేటి నాగేశ్వ రరావు నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ప్రజాసమస్యల ను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన విశేష కృషి చేశారని తప నిరాడంబర వ్యక్తిత్వం సేవాభాంతో అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. యువ పాత్రికేయులకు ఆయన ఆదర్శప్రాయమైన మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. ఆయన మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని అభిప్రా యబడ్డారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పోతుగంటి అలేఖ్య, బిజెపి రాష్ట్రనాయకులు కందుకూరి సత్య నారాయణ, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, రోహిణి ఆక్వానీడ్స్ అధినేత వేలూరు జయచంద్రానాయుడు, ఆర్య వైశ్య కావలి మండల అధ్యక్షులు తటపర్తి రమేష్, శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యఓఉలు బచ్చు వీర స్వామి,కోశాధికారి సివిసి సత్యం, ప్రముఖ వైద్యులు బెజవాడ రవికుమార్, పలు వరు ప్రజాప్రతి నిధులు, ఆర్య వైశ్య సంఘ నాయకులు, జర్నలిస్టులు క్లబ్ పాత్రికేయ లు,కుటుంబ సభ్యులు, స్నేహితులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉదయగిరి సమస్యల పరిష్కారంపై తరచూ సమీక్షలు

### ఉదయగిరి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**ఉదయగిరి, జులై 6, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతిపై తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించి, ప్రతి సమస్యకు నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయగిరిలో స్థానిక అధి కారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గు ర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్య మని అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రస్తావించే ప్రతి సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించే లా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా, ప్రతి సమావేశంలో తీసు కున్న నిర్ణయాల అమలును తదుపరి సమావేశాల్లో పరిశీలిస్తామని స్పష్టం చేశారు. ఉదయగిరి నియో జక వర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్న ఆయన, జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా సహకారంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలి పారు. ఉదయగిరి ప్రాంతంలో అధికశాతం సమస్యలు రెవెన్యూ శాఖకు సంబంధించినవేనని, వాటి పరిష్కా రంపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి నారాయణ , కలెక్టరు హిమాన్షు శుక్లా , ఎమ్మెల్సీ, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , జాయింట్ కలెక్టరు మొగిలి వెంకటేశ్వర్లు ఆర్డీవో ఆత్మకూరు పావని , మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాజీ జడ్పీటీసీ ఛైర్మన్ చెంచల బాబు యాదవ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ రవికుమార్, ఏపీఆర్వో ఖాదర్ మస్తాన్ సేవలు అభినందనీయం: డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



**నెల్లూరు, జులై 6, ప్రభతవార్త – కలెక్టరేట్** జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో డివిజనల్ పిఆర్ఓగా విధులు నిర్వహిస్తూ, ఒంగోలు డిపిఆర్వోగా బదిలీ అయిన ఎస్ రవికుమార్, ఏపీఆర్ఓగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఖాదర్ మస్తాన్ సేవ లుఅభినందనీ యమని డిప్యూటీ డైరెక్ట ర్‌పి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నెల్లూరు లోని డిపిఆర్వో కార్యాలయంలో ఆత్మీ య అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఆర్వో కార్యాలయ అధికారులు రవికుమార్, ఖాదర్ మస్తాన్ పనితీరును ప్రశంసించారు. డిప్యూటీ 2డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ డివిజనల్ పిఆర్ఓగా రవికుమార్, ఏపీఆర్ఓగా ఖాదర్ మస్తాన్ అంకితభావం, నిజాయితీతో పనిచేశారని కొనియాడారు. రవికుమార్, ఖాదర్ మస్తాన్‌ను డిడి వేణుగోపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ఓ శ్యాంకుమార్,ఏవిఎస్ శివరాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ షేక్ నాయబ్, పిఆర్వో వినోద్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ భవాని, రికార్డు అసిస్టెంట్ శోభన్ బాబు, ఫోటోగ్రాఫర్లు గురు ప్రసాద్, గిరి, టెక్నీషియన్లు షేక్ కాలేషా, సాయినాథ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు కలెక్టర్‌చే ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్లు పంపిణీ



**నెల్లూరు, జులై 6, ప్రభాతవార్త – కలెక్టరేట్** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమం ద్వారా మం జూరైన ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం పంపిణీ చేశారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు వాటర్ ప్యూరిఫైయర్లను అందజేశారు. నెల్లూరు నగరంలోని నెల్లూరు నగరం లోని జయభారత్ హాస్పిటల్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా ఈ ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్లను అందించింది. జిల్లాలోని మనుబోలు, సంగం, సైదాపురం, గూడూరు మండలాల పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండడం వారి ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు కార్పొరేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యతలో భాగంగా విద్యా రంగానికి సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ వెంకటేశ్వర్లు, ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, జయభారత్ హాస్పిటల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్‌లో 100 శాతం డిజిటలైజేషన్ సాధించాలి



కోవూరు**, జులై 6, ప్రభాతవార్త** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లోనూ 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయడమే మన లక్ష్యం కావాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆమె నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, బీఎల్ఏలు, కార్యకర్తలతో సర్ పురోగతి, చేపట్టాల్సిన తదుపరి చర్యలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం, ప్రజలకు అవగాహన కల్పించడం, ఫారాలు సేకరించడం వంటి కార్యక్రమాల్లో కష్టపడి పనిచేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినం దించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సర్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారని, ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి ఇంటిని చేరుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఎన్నికల సంఘం కూడా ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యంతో నిర్వహిస్తోందని, అందువల్ల ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కోవూరు నియోజకవర్గంలో మొత్తం 2,69,146 మంది ఓటర్లు ఉన్నారని, 2,64,750 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి 98.37 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని తెలిపారు. అయితే 1,43,305 ఫారాలు మాత్రమే డిజిటలైజ్ కావడంతో 53.24 శాతం మాత్రమే పూర్తైందని, మిగిలిన పనిని మరింత వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి కోవూరు నియోజకవర్గాన్ని జిల్లాలోనే అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. అందుకోసం ప్రతి బూత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి ఫారాలు పూర్తి చేయించాలని, సేకరించిన ప్రతి ఫారాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజ్ చేయాలని సూచించారు. చివరి రోజుల్లో పని పేరుకుపోకుండా ప్రతిరోజూ లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా 2002 జనవరి 1లేదా అంతకంటే ముందు జన్మించిన అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే మండల నాయకత్వం లేదా పార్టీ ఇన్‌చార్జ్‌లకు తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. కేవలం ఫారాల పంపిణీతో పని పూర్తికాదని, ప్రతి అర్హత కలిగిన ఓటరి ఫారం పూర్తిగా డిజిటలైజ్ అయ్యే వరకు నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని,అందరి సహకారంతో కోవూరు నియోజకవర్గాన్ని జిల్లాలోనే అత్యుత్తమస్థానంలో నిలబెట్టగలమనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మిగిలిన కొద్ది రోజులు ప్రతి కార్యకర్త మరింత చొరవతో పనిచేసి, ప్రతి అర్హతకలిగిన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## బిసి హాస్టల్ రిజల్ట్ అద్భుతం ఏపి ఫుడ్ కమీషనర్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



**బుచ్చి జులై 6 ప్రభాత వార్త** బుచ్చిరెడ్డిపాళెం బిసి బాలికల హాస్టల్‌ను ఏపి ఫుడ్ కమీషనర్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. బిసి హాస్టల్‌లో విద్యార్థులు పదో తరగతిలో సాదించిన ఫలితాలు చూసి జిల్లా అధికారిణి పి.వెంకట లక్ష్మిని ,వార్డన్లను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారిణి వెంకట లక్ష్మి పదో తరగతి విద్యార్థులకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బుక్‌ను ఆయనకు చూపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత రిజల్ట్ రావాలని విద్యార్థులకు సూచించారు. మెను ఏలా ఉందని విద్యార్థులను ప్రశ్నించగా విద్యార్థులు బాగుందని సమాధానం చెప్పారు. మెనులో చిన్న చిన్న మార్పులు చేసి విద్యార్థులకు బోజనం బాగా పెట్టాలని ఆయన వార్డన్ లక్ష్మీకి సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అణుగుణంగా చదువుకొని ఉన్నతశిఖరాలకు ఎదగాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బిసి హాస్టల్స్ జిల్లా అధికారిణి పి.వెంకటలక్ష్మీ,ఎస్‌సి హాస్టల్ డిడి కె.శోభారాణి తదితరులున్నారు.